# ఆదికాండము

1 ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను.।
2 భూమి నిరాకారముగాను శూన్యముగాను ఉండెను;
చీకటి అగాధ జలము పైన కమ్మియుండెను; దేవుని ఆత్మ
3 జలములపైన అల్లాడుచుండెను. । దేవుడు—వెలుగు కమ్మని
4 పలుకగా వెలుగు కలిగెను. । వెలుగు మంచిదైనట్టు
దేవుడు చూచెను; దేవుడు వెలుగును చీకటిని వేరుపరచెను. ।
5 దేవుడు వెలుగునకు పగలనియు, చీకటికి రాత్రి అనియు
పేరు పెట్టెను. అస్తమయమును ఉదయమును కలుగగా
ఒక దినమాయెను.

6 మరియు దేవుడు—జలముల మధ్య నొక విశాలము
కలిగి ఆ జలములను ఈ జలములను వేరుపరచును గాకని
7 పలికెను. । దేవుడు ఆ విశాలము చేసి విశాలము క్రింది
జలములను విశాలము మీది జలములను వేరుపరపగా ఆ
8 ప్రకారమాయెను. । దేవుడు ఆ విశాలమునకు ఆకాశమని
పేరు పెట్టెను. అస్తమయమును ఉదయమును కలుగగా
రెండవ దినమాయెను.

9 దేవుడు—ఆకాశము క్రిందనున్న జలము లొకచోటనే
కూర్చబడి ఆరిన నేల కనబడును గాకని పలుకగా ఆ
10 ప్రకారమాయెను. । దేవుడు ఆరిన నేలకు భూమి అని
పేరు పెట్టెను, జలరాశికి ఆయన సముద్రములని పేరు
11 పెట్టెను, అది మంచిదని దేవుడు చూచెను. । దేవుడు—
గడ్డిని విత్తనములిచ్చు చెట్లను భూమిమీద తమ తమ జాతి
ప్రకారము తమలో విత్తనములుగల ఫలమిచ్చు ఫలవృక్ష
ములను భూమి మొలిపించుగాకని పలుకగా ఆ ప్రకార
12 మాయెను. । భూమి గడ్డిని తమ తమ జాతి ప్రకారము
విత్తనములిచ్చు చెట్లను, తమ తమ జాతి ప్రకారము
తమలో విత్తనములుగల ఫలవృక్షములను మొలిపింపగా
13 అది మంచిదని దేవుడు చూచెను. । అస్తమయమును
ఉదయమును కలుగగా మూడవ దినమాయెను.

14 దేవుడు—పగటిని రాత్రిని వేరుపరచునట్లు ఆకాశవిశాల
మందు జ్యోతులు కలుగును గాకనియు, అవి సూచనలను
కాలములను దిన సంవత్సరములను సూచించుటకై యుండు
15 గాకనియు, । భూమిమీద వెలుగిచ్చుటకు అవి ఆకాశ
విశాలమందు జ్యోతులై యుండు గాకనియు పలికెను; ఆ
16 ప్రకారమాయెను. । దేవుడు ఆ రెండు గొప్ప జ్యోతులను,
అనగా పగటిని ఏలుటకు పెద్ద జ్యోతిని రాత్రిని ఏలుటకు
17 చిన్న జ్యోతిని నక్షత్రములను చేసెను. । భూమిమీద వెలు
18 గిచ్చుటకును పగటిని రాత్రిని ఏలుటకును వెలుగును చీక
టిని వేరుపరచుటకును దేవుడు ఆకాశ విశాలమందు వాటి
19 నుంచెను; అది మంచిదని దేవుడు చూచెను. । అస్తమయ
మును ఉదయమును కలుగగా నాలుగవ దినమాయెను.

దేవుడు—జీవముకలిగి చలించువాటిని జలములు సమృ 20
ద్ధిగా పుట్టించును గాకనియు, పక్షులు భూమిపైని ఆకాశ
విశాలములో ఎగురును గాకనియు పలికెను. । దేవుడు జల 21
ములలో వాటి వాటి జాతి ప్రకారము జలములు సమృ
ద్ధిగా పుట్టించిన మహా మత్స్యములను, జీవముకలిగి చలించు
వాటినన్నిటిని, దాని దాని జాతి ప్రకారము రెక్కలుగల
ప్రతి పక్షిని సృజించెను. అది మంచిదని దేవుడు
చూచెను. । దేవుడు—మీరు ఫలించి అభివృద్ధిపొంది 22
సముద్ర జలములలో నిండి యుండుడనియు, పక్షులు
భూమిమీద విస్తరించును గాకనియు, వాటిని ఆశీర్వ
దించెను. । అస్తమయమును ఉదయమును కలుగగా అయి 23
దవ దినమాయెను.

దేవుడు—వాటి వాటి జాతి ప్రకారము జీవముగల 24
వాటిని, అనగా వాటి వాటి జాతి ప్రకారము పశువులను
పురుగులను అడవి జంతువులను భూమి పుట్టించుగాకని పలి
కెను; ఆ ప్రకారమాయెను. । దేవుడు ఆ యా జాతుల 25
ప్రకారము అడవి జంతువులను, ఆ యా జాతుల ప్రకా
రము పశువులను, ఆ యా జాతుల ప్రకారము నేలను
ప్రాకు ప్రతి పురుగును చేసెను. అది మంచిదని దేవుడు
చూచెను. । దేవుడు—మన స్వరూపమందు మన పోలికె 26
చొప్పున నరులను చేయుదము; వారు సముద్రపు చేప
లను ఆకాశ పక్షులను పశువులను సమస్త భూమిని భూమి
మీద ప్రాకు ప్రతి జంతువును ఏలుదురుగాకనియు పలి
కెను. । దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను; 27
దేవుని స్వరూపమందు వాని సృజించెను; స్త్రీనిగాను పురు
షునిగాను వారిని సృజించెను. । దేవుడు వారిని ఆశీర్వ 28
దించెను; ఎట్లనగా—మీరు ఫలించి అభివృద్ధిపొంది విస్త
రించి భూమిని నిండించి దానిని లోపరచుకొనుడి; సము
ద్రపు చేపలను ఆకాశ పక్షులను భూమిమీద ప్రాకు ప్రతి
జీవిని ఏలుడని దేవుడు వారితో చెప్పెను. । దేవుడు— 29
ఇదిగో భూమిమీదనున్న విత్తనములిచ్చు ప్రతి చెట్టును
విత్తనములిచ్చు వృక్షఫలముగల ప్రతి వృక్షమును మీ కిచ్చి
యున్నాను; అవి మీ కాహారమగును. । భూమిమీదనుండు 30
జంతువులన్నిటికిని ఆకాశ పక్షులన్నిటికిని భూమిమీద
ప్రాకు సమస్త జీవులకును పచ్చని చెట్లన్నియు ఆహారమగు
నని పలికెను. ఆ ప్రకారమాయెను. । దేవుడు తాను చేసి 31
నది యావత్తును చూచినప్పుడు అది చాలమంచిదిగ
నుండెను. అస్తమయమును ఉదయమును కలుగగా ఆరవ
దినమాయెను.

ఆకాశమును భూమియు వాటిలోనున్న సమస్త సమూ **2**
హమును సంపూర్తి చేయబడెను. । దేవుడు తాను చేసిన తన 2

పని యేడవదినములోగా సంపూర్తిచేసి, తాను చేసిన తన పని
3 యంతటినుండి యేడవ దినమున విశ్రమించెను. । కాబట్టి
దేవుడు ఆ యేడవ దినమును ఆశీర్వదించి పరిశుద్ధపరచెను;
ఏలయనగా దానిలో దేవుడు తాను చేసినట్టియు, సృజించి
నట్టియు తన పని అంతటినుండి విశ్రమించెను.
4 దేవుడైన యెహోవా భూమిని ఆకాశమును చేసిన
దినమందు భూమ్యాకాశములు సృజించబడినప్పుడు వాటి
5 వాటి ఉత్పత్తిక్రమము ఇదే. । అదివరకు పొలమందలి
యే పొదయు భూమిమీద నుండలేదు. పొలమందలి యే
చెట్టును మొలవలేదు; ఏలయనగా దేవుడైన యెహోవా
భూమిమీద వాన కురిపించలేదు, నేలను సేద్యపరచుటకు
6 నరుడులేడు; । అయితే ఆవిరి భూమినుండి లేచి నేల అంత
7 టిని తడిపెను. । దేవుడైన యెహోవా నేలమంటితో
నరుని నిర్మించి వాని నాసికారంధ్రములలో జీవవాయువును
8 ఊదగా నరుడు జీవాత్మ ఆయెను. । దేవుడైన యెహోవా
తూర్పున ఏదెనులో ఒక తోటవేసి తాను నిర్మించిన నరుని
9 దానిలో ఉంచెను. । మరియు దేవుడైన యెహోవా చూపు
నకు రమ్యమైనదియు ఆహారమునకు మంచిదియునైన ప్రతి
వృక్షమును, ఆ తోటమధ్యను జీవవృక్షమును, మంచి చెడ్డల
10 తెలివినిచ్చు వృక్షమును నేలనుండి మొలిపించెను. । మరియు
ఆ తోటను తడుపుటకు ఏదెనులోనుండి ఒక నది బయలు
దేరి అక్కడనుండి చీలిపోయి నాలుగు శాఖలాయెను. ।
11 మొదటిదాని పేరు పీషోను; అది హవీలా దేశమంతటి చుట్టు
12 పారుచున్నది; అక్కడ బంగారమున్నది. । ఆ దేశపు
బంగారము శ్రేష్ఠమైనది; అక్కడ బోళమును గోమేధికము
13 లును దొరుకును. । రెండవ నది పేరు గీహోను; అది కూషు
14 దేశమంతటి చుట్టు పారుచున్నది. । మూడవ నది పేరు
హిద్దెకెలు; అది అష్షూరు[1] తూర్పు వైపున పారుచున్నది.
15 నాలుగవ నది యూఫ్రటీసు. । మరియు దేవుడైన యెహోవా
నరుని తీసికొని ఏదెను తోటను సేద్యపరచుటకును దాని
16 కాచుటకును దానిలో ఉంచెను. । మరియు దేవుడైన
యెహోవా—ఈ తోటలోనున్న ప్రతి వృక్ష ఫలములను
17 నీవు నిరభ్యంతరముగా తినవచ్చును; । అయితే మంచి చెడ్డల
తెలివినిచ్చు వృక్ష ఫలములను తినకూడదు; నీవు వాటిని తిను
దినమున నిశ్చయముగా చచ్చెదవని నరుని కాజ్ఞాపించెను.
18 మరియు దేవుడైన యెహోవా—నరుడు ఒంటరిగా
నుండుట మంచిది కాదు; వానికి సాటియైన సహాయ
19 మును వానికొరకు చేయుదుననుకొనెను. । దేవుడైన
యెహోవా ప్రతి భూజంతువును ప్రతి ఆకాశపక్షిని
నేలనుండి నిర్మించి, ఆదాము వాటికి ఏ పేరు పెట్టునో
చూచుటకు అతని యొద్దకు వాటిని రప్పించెను. జీవముగల
ప్రతిదానికి ఆదాము ఏ పేరు పెట్టెనో ఆ పేరు దానికి
20 కలిగెను. । అప్పుడు ఆదాము సమస్త పశువులకును ఆకాశ
పక్షులకును సమస్త భూజంతువులకును పేరులు పెట్టెను.
అయినను ఆదామునకు సాటియైన సహాయము అతనికి లేక
21 పోయెను. । అప్పుడు దేవుడైన యెహోవా ఆదామునకు
గాఢనిద్ర కలుగజేసి అతడు నిద్రించినప్పుడు అతని ప్రక్క
టెముకలలో ఒక దానిని తీసి ఆ చోటును మాంసముతో
పూడ్చి వేసెను. । తరువాత దేవుడైన యెహోవా తాను 22
ఆదాము నుండి తీసిన ప్రక్కటెముకను స్త్రీనిగా నిర్మించి
ఆమెను ఆదాము నొద్దకు తీసికొనివచ్చెను. । అప్పుడు 23
ఆదాము ఇట్లనెను—

నా యెముకలలో ఒక యెముక
నా మాంసములో మాంసము
ఇది నరునిలోనుండి తీయబడెను గనుక నారి అన
బడును.

కాబట్టి పురుషుడు తన తండ్రిని తన తల్లిని విడిచి తన 24
భార్యను హత్తుకొనును; వారు ఏక శరీరమైయుందురు.
అప్పుడు ఆదామును అతని భార్యయు వారిద్దరు దిగం 25
బరులుగా నుండిరి; అయితే వారు సిగ్గు ఎరుగక యుండిరి.

దేవుడైన యెహోవా చేసిన సమస్త భూజంతు 3
వులలో సర్పము యుక్తిగలదై యుండెను. అది ఆ
స్త్రీతో—ఇది నిజమా? ఈ తోట చెట్లలో దేని ఫలముల
నైనను మీరు తినకూడదని దేవుడు చెప్పెనా? అని అడి
గెను. । అందుకు స్త్రీ—ఈ తోట చెట్ల ఫలములను మేము 2
తినవచ్చును; । అయితే తోట మధ్యనున్న చెట్టు ఫలము 3
లనుగూర్చి దేవుడు—మీరు చావకుండునట్లు వాటిని తిన
కూడదనియు, వాటిని ముట్టకూడదనియు చెప్పెనని సర్ప
ముతో అనెను. । అందుకు సర్పము—మీరు చావనే 4
చావరు; । ఏలయనగా మీరు వాటిని తిను దినమున మీ 5
కన్నులు తెరవబడుననియు, మీరు మంచి చెడ్డలను ఎరిగిన
వారై దేవతలవలె ఉందురనియు దేవునికి తెలియునని
స్త్రీతో చెప్పగా । స్త్రీ ఆ వృక్షము ఆహారమునకు మంచి 6
దియు, కన్నులకు అందమైనదియు, వివేకమిచ్చు రమ్యమై
నదియునై యుండుట చూచినప్పుడు ఆమె దాని ఫలము
లలో కొన్ని తీసికొని తిని తనతోపాటు తన భర్తకును
ఇచ్చెను, అతడుకూడ తినెను; । అప్పుడు వారిద్దరి కన్నులు 7
తెరవబడెను; వారు తాము దిగంబరులమని తెలిసికొని
అంజూరపు ఆకులు కుట్టి తమకు కచ్చడములను చేసికొనిరి. ।
చల్లపూటను ఆదామును అతని భార్యయు తోటలో సంచ 8
రించుచున్న దేవుడైన యెహోవా స్వరమును విని, దేవుడైన
యెహోవా ఎదుటికి రాకుండ తోటచెట్ల మధ్యను దాగు
కొనగా । దేవుడైన యెహోవా ఆదామును పిలిచి— 9
నీవు ఎక్కడ ఉన్నావనెను. । అందుకతడు—నేను తోటలో 10
నీ స్వరము వినినప్పుడు దిగంబరినిగా నుంటినిగనుక భయ
పడి దాగుకొంటిననెను. । అందుకాయన—నీవు దిగంబరివని 11
నీకు తెలిపినవాడెవడు? నీవు తినకూడదని నేను నీ కాజ్ఞా
పించిన వృక్షఫలములు తింటివా? అని అడిగెను. । అందుకు 12
ఆదాము—నాతో నుండుటకు నీవు నాకిచ్చిన ఈ స్త్రీయే
ఆ వృక్షఫలములు కొన్ని నా కియ్యగా నేను తింటిననెను. ।
అప్పుడు దేవుడైన యెహోవా స్త్రీతో—నీవు చేసినది 13
యేమిటని అడుగగా స్త్రీ—సర్పము నన్ను మోసపుచ్చి
నందున తింటిననెను. అందుకు దేవుడైన యెహోవా 14
సర్పముతో నీవు దీని చేసినందున పశువులన్నిటిలోను

[1] పరాతు

భూజంతువు లన్నిటిలోను నీవు శపించ బడినదానవై నీ
కడుపుతో ప్రాకుచు నీవు బ్రదుకు దినములన్నియు
15 మన్ను తిందువు. । మరియు నీకును స్త్రీకిని నీ సంతాన
మునకును ఆమె సంతానమునకును వైరము కలుగజేసెదను.
అది[1] నిన్ను తలమీద కొట్టును; నీవు దానిని మడిమె
16 మీద కొట్టుదువని చెప్పెను. । ఆయన స్త్రీతో నీ
ప్రయాసమును నీ గర్భవేదనను నేను మిక్కిలి హెచ్చించె
దను; వేదనతో పిల్లలను కందువు; నీ భర్తయెడల నీకు
వాంఛ కలుగును; అతడు నిన్ను ఏలునని చెప్పెను. ।
17 ఆయన ఆదాముతో—నీవు నీ భార్యమాట విని—తినవద్దని
నేను నీ కాజ్ఞాపించిన వృక్షఫలములు తింటివి గనుక నీ
నిమిత్తము నేల శపింపబడియున్నది; ప్రయాసముతోనే
నీవు బ్రదుకు దినములన్నియు దాని పంట తిందువు; ।
18 అది ముండ్ల తుప్పలను గచ్చపొదలను నీకు మొలిపించును;
19 పొలములోని పంట తిందువు; । నీవు నేలకు తిరిగి చేరు
వరకు నీ ముఖపు చెమట కార్చి ఆహారము తిందువు; ఏల
యనగా నేలనుండి నీవు తీయబడితివి; నీవు మన్నే గనుక
20 తిరిగి మన్నైపోదువని చెప్పెను. । ఆదాము తన
భార్యకు హవ్వ అని పేరు పెట్టెను, ఏలయనగా ఆమె
21 జీవముగల ప్రతివానికిని తల్లి. । దేవుడైన యెహోవా
ఆదామునకును అతని భార్యకును చర్మపు చొక్కాయిలను
చేయించి వారికి తొడిగించెను.

22 అప్పుడు దేవుడైన యెహోవా—ఇదిగో మంచి చెడ్డ
లను ఎరుగునట్లు, ఆదాము మనలో ఒకనివంటివాడా
యెను. కాబట్టి అతడు ఒకవేళ తన చెయ్యి చాచి జీవ
వృక్షఫలమును కూడ తీసికొని తిని నిరంతరము జీవించు
23 నేమో అని । దేవుడైన యెహోవా అతడు ఏ నేలనుండి
తీయబడెనో దాని సేద్యపరచుటకు ఏదెను తోటలోనుండి
24 అతని పంపివేసెను. । అప్పుడాయన ఆదామును వెళ్లగొట్టి
ఏదెను తోటకు తూర్పుదిక్కున కెరూబులను, జీవవృక్ష
మునకు పోవు మార్గమును కాచుటకు ఇటు అటు తిరుగు
చున్న ఖడ్గజ్వాలను నిలువబెట్టెను.

# The Holy Bible

## *Telugu*

0.43M–53–1987–BSI/KBS

©
The Bible Society of India
20 Mahatma Gandhi Road
Bangalore